సర్పంచ్‌లను గౌరవించాలి

తాళ్లపూడి, న్యూస్‌విజన్ : తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన రాష్ట్రా ముఖ్యమంత్రి పర్యటనలో గ్రామ సర్పంచ్‌కి గౌరవం లభించలేదు సరికదా, పలువురు నాయకులు గ్రామస్థులతో కూర్చున్న ఆమెను ప్రోగ్రాం షీట్‌లో పెరు లేదని చెప్పి బలవంతంగా బయటకు పంపివేసిన భాధకార పరిస్థితి ఏర్పడింది. మండలంలో వైకాపా బలంగా ఉన్న సమయంలో టీడీపీ వర్గానికి చెందిన దళిత మహిళ రాపాక రాజేశ్వరి ఏకైక టీడీపీ వర్గ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరైన కార్యక్రమం లో సర్పంచ్ కి స్థానం కల్పించకపోవటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెను బయటకు పంపిన సమయంలో అక్కడే ఉన్న టీడీపీ నాయకులు కూడా పట్టించుకోకపోవడం మరింత విశేషం.

బహునాయకత్వాలు వద్దు

తాళ్లపూడి, న్యూస్ విజన్ : కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు ప్రవర్తించాల్సిన తీరు విధానాలు మార్చుకోవాలని సున్ని తంగా హెచ్చరించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుగు ప్రయాణంలో కాపవరం ఏ.ఎం.సి గోడౌన్స్‌లో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ముప్పిడి పనితీరు మెరుగ్గానే ఉందని, 69 శాతం మార్కులు సాధించారని, అయితే ఆయన నియోజకవర్గంలో ఆయన స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందన్నారు. కొవ్వూరులో బహునాయకత్వాలు వల్ల పార్టీకి నష్టం వాటిల్లుతోందని, టీడిపి దగ్గర ప్రతి నాయకుని చిట్టా ఉంటుందని, అందరి గురించి సర్వే రిపోర్టలున్నాయని అన్నారు. 2009-14 సమయంలో అప్పటి మంత్రి వర్యులు జవహర్‌తో టీడీపీ నాయకులు మధ్య ఏర్పడ్డ విభేదాలు కారణంగా ద్వి సభ్య కమిటీ ఏర్పాటు చేశారు. కొవ్వూరులో 2019 లో ఓడిపోయిన పార్టీ తిరిగి 2024 లో ఎన్డీయే కూటమిలో విజయం సాధించింది. కొవ్వూరు నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా ఉన్న కొవ్వూరులో విజయం అయితే సాధించాం కానీ బహునాయకత్వాలు కారణంగా సర్వేలో వెనుకబడి ఉందన్నారు. వివాదాల కారణంగా మాజీ మంత్రి జవహర్‌కు వేరే కార్యక్రమాలు అప్పగించి, తాజాగా ఎస్సి కమిషన్ చైర్మన్ పదవి కేటాయించానని, పార్టీ కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం నాయకులు, కార్యకర్తలు పై ఉందన్నారు. కార్యకర్తల సమావేశంలో జవహర్ వర్గీయులు తమను కలుపుకోవటం లేదని ఓ సీనియర్ నాయకుడు ఆరోపించారు. అలాగే నాయకులు మాట అధికారులు కూడా లెక్క చేయడం లేదని కూడా ఎమ్మెల్యే వర్గియులు ఆరోపించారు. మొత్తం మీద టీడీపీ అంతా ఒక టీమ్ గా పని చేస్తే మంచి ఫలితలు సాదించగలమని ముఖ్యమంత్రి బాబు సున్నితంగా క్లాసు తీసుకున్నారని సమాచారం. ముఖ్యం గా నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గానికి మరింత అవకాశాలు కల్పించి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు.

బీఎంపీల సర్వసభ్య సమావేశం

- గ్యాస్ట్రాలజీ,న్యూమరాలజీ, గైనిక్ కేసులపై అవగాహన సదస్సు

రాజమహేంద్రవరం, న్యూస్ విజన్ : డాక్టర్స్ డే సందర్భంగా ది ఏపీ స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాజమహేంద్రవరం నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం నగర్ లోని జీవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జివిఎస్ హాస్పిటల్ అధినేతలు గ్యాస్ట్రాల జీపై అలాగే న్యూరాలజిపై, గైనిక్ కేసులపై సభ్యులకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అనంతరం డాక్టర్లకు డాక్టర్స్ డే సందర్భంగా సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, అక్షయ కో-ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థాపకులు, చైర్మన్ అయినటువంటి లంక సత్యనారాయణ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మ శ్రీనివాసరావు, రాష్ట్ర గౌరవ సలహాదారులు ఆకాశం గౌరీష్ బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కన్నాబత్తుల శ్రీనివాస్, తూర్పుగోదావరి జిల్లా పక్కుర్తి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దబ్బడ రాంబాబు ఉపాధ్యక్షులు ఎంవివి సత్యనారాయణ, కోశాధికారి కె.వి.ఎస్. ఆంజనేయులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సభ్యులు 120 మంది హాజయ్యారని రాజమండ్రి నగర శాఖ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి వి. బాలకృష్ణ వీవీ ప్రసాద్ బాబు వీ శివశంకర్, కార్యవర్గ సభ్యులు ప్రకటనలో తెలియజేశారు.

11న కొలువుతీరనున్న రోటరీ జంగారెడ్డిగూడెం 42వ నూతన కార్యవర్గం

జంగారెడ్డిగూడెం, న్యూస్ విజన్ : రోటరీ క్లబ్ 25-26 అధ్యక్ష, కార్యదర్సులుగా క్లబ్ ఆవిర్భావం జరిగిన 42 సంవత్సరాలలో తొలి సారిగా యువ దంపతులు భాద్యతలు చేపట్టనున్నారు. అధ్యక్షునిగా పెనుమర్తి సురేష్ బాబు, కార్యదర్శిగా పెనుమర్తి సంధ్యా ప్రవల్లిక జులై 11,శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి స్థానిక శ్రీ మల్లాది సీతా రామలింగేశ్వరరావు రోటరీ కమ్యూనిటీ హాల్ లో జరగనున్న నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారంలో అధ్యక్షులు ఊడా రాంగోపాల్ (గోపీ) నుండి నూతన అధ్యక్షులుగా పెనుమర్తి సురేష్ బాబు, కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్ నుండి నూతన కార్య దర్శిగా సంధ్య ప్రవల్లికతో కూడిన 42వ నూతన కార్యవర్గం బాధ్య తలు స్వీకరిస్తుం దని వ్యవస్థాపక కార్యదర్శి మల్లాది సీతారామారావు (ఎంఎస్ఆర్) తెలిపారు. కార్యక్రమంలో స్థాపిత అధికారిగా పాల్గొ ననున్న 25-26 రోటరీ జిల్లా 3020 గవర్నర్ కాకినాడకు చెందిన డాక్టర్ కళ్యాణచక్రవర్తి చేతుల మీదుగా భాద్యతలు స్వీకరిస్తారని, విశిష్ట అతిథిగా పూర్వ గవర్నర్ విశ్వనాథం భాస్కరరాం తో పాటు 25-26 అసిస్టెంట్ గవర్నర్ కొయ్యలగూడెంకు చెందిన ఏ విశ్వనాథశర్మ, ప్రస్తుత అసిస్టెంట్ గవర్నర్ దాకారపు కృష్ణ, అతిథులుగా నిడదవోలు క్లబ్ అధ్యక్ష, కార్యదర్సులు మీసాల శివరాం ప్రసాద్,దారపురెడ్డి శివరాం ప్రతాప్ మరియు కొయ్యలగూడెం క్లబ్ అధ్యక్షులు మాలేటి సత్యనారాయణ పాల్గొంటారని క్లబ్ వ్యవస్థాపిత సభ్యులు చామర్తి శ్రీరాములు తెలిపారు. కాగా పెనుమర్తి సురేష్ బాబు వ్యవసాయం వృత్తిగా కలిగివుండి సమాజసేవ, ఆధ్యాత్మిక సేవలో కొనసాగుతూ పలు సంస్థల్లో కీలకంగా వ్యవహరించి తమ దైన రీతిలో బహు ముఖాలుగా సేవను అందించడంద్వారా మెట్ట ప్రాంత కూరగాయల రైతు సంఘం అధ్యక్షులుగా,సేంద్రియ కూర గాయల రైతు సంఘం అధ్యక్షులుగా,శ్రీ వెంకటేశ్వర నిమ్మకాయల వర్తక సంఘం గౌరవ సలహాదారుగా సేవలు అందించి ప్రస్తుతం శ్రీ వెంక టేశ్వర నిమ్మకాయల వర్తక సంఘం ఉపాధ్యక్షునిగా సేవలు అందించడంతో పాటు గతంలో మానవత జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శిగా పనిచేసి ప్రస్తుతం మానవత జిల్లా ఎడిటోరియల్ బోర్డు మెంబర్గా, అబ్దుల్ కలాం స్వచ్ఛంద సేవాసంస్థ గౌరవ సలహాదారుగా కొన సాగుతున్నారు. సురేష్ బాబు సతీమణి సంధ్యా ప్రవల్లిక ఉన్నత విద్యను అభ్యసించి గృహిణిగా ఉంటూ భర్తతో పాటు సమాజ సేవలో తోడై నిలిచేక్రమంలో కార్యదర్శిగా భాద్యతలు చేపట్ట బోవడం విశేషం. జులై 11 న భాద్యతలు చేపట్టినా వీరి సేవా సంవ త్సరం జులై 1,2025 నుండి జూన్ 30,2026 వరకూ ఉంటుంది. రోటరీ సభ్యులు వీరి నియామకం ఏకగ్రీవం చేసి అభినందించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందచేస్తాం

- ప్రజలకు ఏం కావాలో అవి చేస్తున్నాం
- త్వరలో రాజమండ్రి సిటీలో 5,100 రేషన్ కార్డులు పంపిణీ
- కొత్తగా 360 వితంతు పింఛన్లు
- సుపరిపాలన తొలి అడుగు ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం, న్యూస్ విజన్ : రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో అర్హులందరికీ ఇళ్ళ పట్టాలు పెన్షన్లు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పష్టం చేశారు. ప్రభుత్వం పిలుపు మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఒకటో డివిజన్ నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాజమహేంద్రవరం సిటీ పరిశీలకులు బోళ్ల ప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యార్రా వేణు గోపాల రాయుడు, కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నాయకులు వర్రే శ్రీనివాస్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య తదితరులతో కలిసి డివిజన్ ఇంచార్జ్ కడలి రామకృష్ణ పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో ఫోటో అప్ లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఏడాది కాలం నుంచి ప్రజలకు అవసరమైన రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నామని, నగరంలో వర్షం ముంపు ప్రాంతాల్లో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. వీరభద్రపురం, వి.ఎల్.పురంలో ముంపు సమస్యకు పరిష్కారం చూపించామని, మిగతా ప్రాంతాల్లో కూడా ముంపు నివారణకు ఏం చేయాలనేది అధికారులతో కలిసి యోచి స్తున్నట్లు ఆయన చెప్పారు. రాజమండ్రి నగరంలో 5,100 రేషన్ కార్డులు, 360 కొత్త పెన్షన్లు త్వరలో పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. అలాగే అర్హులందరికీ ఇళ్ళ పట్టాలు అందచేస్తామని, గత వైసీపీ పాలనలో ఇచ్చిన చెల్లని పట్టాలను కూడా ఏవిధంగా మార్పులు చేసి పేద ప్రజలకు అందించాలనే దానిపై కసరత్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రాజమండ్రి సిటీలో ఒక్క రేషన్ కార్డు కొత్తగా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. ఇప్పుడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టీటీడీకి చెందిన నాయకులు, క్లస్టర్లు, యూనిట్లు, బూత్ స్థాయి సభ్యులు అంతా ఇంటింటికీ వెళ్లి రూ. వెయ్యి పెంచిన పెన్షన్ వల్ల సంతృప్తిగా ఉందా లేదా, దీపం పథకంలో గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం వల్ల సంతోషంగా ఉన్నారా లేదా అనేది తెలుసుకుని వారికి ఇంకా ఏమి కావాలో అది కూడా అడిగి ఈ వివరాలను మై టీడీపీ యాప్ ద్వారా అధిష్టానానికి పంపిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఏడాది పాలనలో ఇలా ఏ ప్రభుత్వం కూడా ఎమ్మెల్యేలను, నాయకులను ప్రజలు వద్దకు ఇంటింటికీ వెళ్ళమని ఇంతవరకు చెప్పలేదని, కూటమి ప్రభుత్వం మాత్రం చేసిన మంచిని చెప్పడానికి, ప్రజలకు ఇంకేం కావాలో తెలుసుకునేందుకు ఇలా ఎమ్మెల్యేలను, నాయకులను డోర్ టు డోర్ పంపించిందని ఆయన అన్నారు. ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంవల్ల తాము ప్రజల వద్దకు వెళ్ళగలుగుతున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

3న భారతీయ క్రైస్తవ దినోత్సవం

- ఏవి అప్పారావు రోడ్డు సిఎస్ఎన్ చర్చి ప్రాంగణంలో భారీ ఏర్పాట్లు
- హాజరుకానున్న ప్రజాప్రతినిధులు, క్రైస్తవ మత పెద్దలు
- జయప్రదం చేయాలని బిషప్ ప్రతాప్ సిన్హా, తదితరుల పిలుపు

రాజమహేంద్రవరం, న్యూస్ విజన్ : తూర్పు గోదావరి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్, రాజమండ్రి పాస్టర్స్ ఫెలోషిప్ సంయుక్త సౌజన్యంలో జూలై 3వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటలకు స్థానిక ఏవి అప్పారావు రోడ్డులోని సిఎస్ఎన్ చర్చి ప్రాంగణంలో భారతీయ క్రైస్తవ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తూర్పు గోదావరి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్, బిషప్ కె. ప్రతాప్ సిన్హా చెప్పారు. ప్రభువైన యేసుక్రీస్తు 12మంది శిష్యులలో ఒకరైన పరిశుద్ధ తోమా క్రీస్తు శకం 52 సంవత్సరంలో భారత దేశానికి (కేరళ) వచ్చి క్రీస్తు సువార్త గురించి పరిచయం చేసారని బిషప్ ప్రతాప్ సిన్హా తెలిపారు. బుధవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రీ.శ. 72 లో చెన్నై ప్రాంతంలో 'తోమా' ప్రాణ త్యాగ దినమైన జులై 3న సాంప్రదాయకంగా భారతీయ క్రైస్తవ దినోత్సవాన్ని యేసు క్రీస్తు శిష్యులు భారత దేశానికి క్రైస్తవులు చేసిన మేలు గుర్తు చేస్తూ 2021 నుంచి భారతీయ క్రైస్తవ దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రతాప్ సిన్హా వివరించారు. ప్రేమ, సేవ, వేడుక అనే నినాదంతో చేస్తున్న పర్వదినంగా ఆయన చెప్పారు. క్రీస్తు ప్రేమ, రక్షణ, క్రీస్తు తత్త్వం తెలియపరుస్తూ, భారతీయ క్రైస్తవ దినోత్సవం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. దేశంలో క్రైస్తవ మిషనరీ లు, క్రైస్తవులు చేసిన, చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ తెల్సి నవేనని ఆయన అన్నారు. హెరీసన్నా మందిర్, దైవజనులు పాస్టర్ డా జాన్ వెస్లీ వర్తమానం అందించే, క్రైస్తవ దినోత్సవానికి క్రైస్తవ పెద్దలు అంతా విచ్చేస్తారని ప్రతాప్ సిన్హా చెప్పారు. ఈ సభకు ముఖ్య గౌరవ అతిథులుగా రాజకీయ ప్రతినిధులను ఆహ్వానించి సత్క రిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంత్రి కందుల దురేష్, పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజమండ్రి శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, క్రైస్తవ నాయకులు సోదరులు గాలి సుబ్బ రాజు, టీడీపీ రాష్ట్ర నాయకులు కాశీ నవీన్ కుమార్, ఎమ్ఎస్ఆర్ చంద్ర శేఖర్ యాదవ్, అలాగే పట్టణ, జిల్లా,రాష్ట్ర క్రైస్తవ పెద్దలు నాయకులను ఆహ్వానించా మని ప్రతాప్ సిన్హా వివరించారు. ప్రజాప్రతినిధులను ఈసందర్భంగా సత్కరిస్తామని ఆయన తెలిపారు. దైవజనులు పెద్దఎత్తున విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. సభ అనంతరం ప్రేమ విందు ఉంటుందని ప్రతాప్ సిన్హా చెప్పారు. రాజమండ్రి పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవరెండ్. పి. టాటా విక్టర్, మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో క్రైస్తవ ప్రతినిధులు సేవా మార్గం కల్గి ఉన్నారని, క్రీ.శ 52లోనే భారత దేశంలో క్రైస్తవం పరిచయం అయిందని, అప్పటి నుంచి క్రైస్తవ సేవలను గుర్తుచేస్తూ భారతీయ క్రైస్తవ దినోత్సవం చేస్తున్నామని వివరించారు. తూర్పు గోదావరి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ సెక్రటరీ రెవరెండ్, డాక్టర్ జుహాని డాక్టర్ జుహాని హలోనేస్ మాట్లాడుతూ క్రైస్తవం బ్రిటిషు వారి సమయంలో వచ్చిందని చెబుతున్న దాంట్లో నిజం లేదన్నారు. క్రీ.శ 52లోనే పరిశుద్ధ తోమా భారత దేశం వచ్చి క్రైస్తవం పరిచయం చేసారని తెలిపారు. మతమార్పిడి బలవంతంగా చేసేది కాదని, అది విశ్వాసానికి సంబంధించిన అంశమని ఆయన స్పష్టంచేశారు. బలవంతంగా మతమార్పిడులు చేస్తున్నారన్న ప్రచారాన్ని ఖండిస్తున్నామని అన్నారు.

డాక్టర్ మోజెస్ బాబు మాట్లాడుతూ క్రీస్తు శకం 52లో తోమా భారతదేశానికి వచ్చి క్రైస్తవాన్ని ప్రచారం చేయడం 72 జూలై 3న మరణించడం నేపథ్యంలో ఆ తేదీన భారతీయ క్రైస్తవ దినోత్సవం చేస్తున్నట్లు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ డాక్టర్. కె.మోజెస్‌బాబు మాట్లా డుతూ క్రీ.శ. 52లో 'తోమా' భారతదేశానికి వచ్చి క్రైస్తవాన్ని ప్రచారం చేయడం 72 జూలై 3న మరణించడం నేపథ్యంలో ఆ తేదీన భార తీయ క్రైస్తవ దినోత్సవం 'తోమా' పేరిట ఘనమైన కార్యక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేలాదిమంది దైవజనులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని ఆయన అంచనా వేశారు.తూర్పు గోదావరి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అడిషనల్ సెక్రటరీ రెవరెండ్. ఎమ్.విజయసారధి, రాజమండ్రి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ జనరల్ సెక్రటరీ రెవరెండ్ జి. జాన్ ప్రసాద్, ట్రెజరర్, రెవరెండ్. డాక్టర్. టి. సుకుమార్ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తున్న టీడీపీ నాయకులు

జంగారెడ్డిగూడెం, న్యూస్ విజన్ : సుపరిపాలల్లో తొలి అడుగు అనే కార్యక్రమం ప్రతి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తున్న టిడిపి నాయకులు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ పిలుపు మేరకు జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ అధ్యక్షతన జోరున వర్షం కురుస్తున్న కాకర్ల కాంప్లెక్స్ వద్ద గల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి సీనియర్ నాయకులు మండవ లక్ష్మణ రావు, పరిమి సత్యనారాయణ, రావూరి కృష్ణ, అల్లూరి రామకృష్ణ, కౌన్సిలర్స్ కరుటూరి రమాదేవి, తెలగారపు జ్యోతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడ నుండి 16వ వార్డు, 17వ వార్డులో ''సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. పట్టణ అధ్య క్షులు కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగని కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏడాది కాలంలో జరిగిన సూపర్ సిక్స్ లో భాగంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించి అన్నా క్యాంటిన్ పునరుద్ధరణ, ఎన్టీఆర్ భరోసా పెంక్షన్స్, మెగా డి.ఎస్.సి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్స్, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రమాణం, త్వరలో ఇవ్వబోయే ఆడబిడ్డనిధి, నిరుద్యోగ భృతి కార్యక్రమాలు అమలవుతాయని, చిన్న చిన్న షరతుల వల్ల కొంతమందికి పథకాలు అందడం ఇబ్బందిగా ఉన్న విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పెనుమర్తి రామ్ కుమార్, బొబ్బర రాజు పాల్ కుమార్, చెరుకూరి శ్రీధర్, గుమ్మడి ప్రసాద్, అబ్బిన దత్తాత్రేయ, అల్లూరి రామకృష్ణ, మహంకాళి రాంబాబు, బూరుగుపల్లి సూరి బాబు, గొల్లపూడి శ్రీదేవి, షేక్ యాకుబ్, తూటి కుంట రాము, మారిశెట్టి సత్యనారాయణ, తూటికుంట దుర్గారావు, మహంకాళి శ్రీనివాసు, 16వార్డు అధ్యక్ష కార్యదర్శి మహమ్మద్ రఫీ, బూత్ ఇంచార్జులు, 17వ వార్డు బ్రహ్మం, బూత్ ఇంచార్జులు, కంపా రాజేంద్ర, కోనేటి చంటి, నంగులూరి జగత్, గెడా సుబ్రహ్మణ్యం, కొంచాడ ప్రసాద్, చేను ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్‌లు కంచర్ల గణేష్, బేతాళ మురళి, కరణం రాంబాబు, శీలం గోపి, పాకనాటి కాశీ, తాని గడప సుమలత, కన్నా శ్రీదేవి, వేములపాడు నాగరాజు, మిడతా సురేష్, గెడ సుబ్రహ్మణ్యం, సుంకర లక్ష్మణరావు, చిత్తపురి దుర్గేష్, పాలూరి లక్ష్మణరావు, తోట కృపవరం, కొత్తూరు సత్తిబాబు మరియూ వార్డు అధ్యక్ష కార్యదర్శులు, బూత్ ఇంచార్జులు, నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

-పాల్గొన్న ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్

పోలవరం, న్యూస్ విజన్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బొరగం. శ్రీనివాస్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలకు ఎటు వంటి అంతరాయం కలగకుండా నిర్విరామంగా కొనసాగించడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అవ్వా తాతలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి నెల మొదటి రోజున అర్హులైన వారందరికీ పెన్షన్ల నగదును అందించాలని అధికారులందరికీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని చైర్మన్ బొరగం. శ్రీనివాస్, అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వై. కొండల్ రావు , పోలవరం క్లస్టర్ ఇంచార్జ్ ఆకుల కొండబాబు, (రాజా) పాల్గొన్నారు.

అడపా శ్రీహరి కమిటీయే కొనసాగింపు

- శ్రీ సువర్ణ వర్తక సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం
- ఈ కమిటీకే రాష్ట్ర సంఘ గుర్తింపు ఇస్తున్నట్లు వెల్లడి

రాజమహేంద్రవరం, న్యూస్ విజన్ : శ్రీ సువర్ణ వర్తక సంఘ సర్వసభ్య సమావేశం స్థానిక గుండువారి వీధిలోని శ్రీ సువర్ణ వర్తక సంఘ కళ్యాణ మండపంలో ఈరోజు సంఘ అధ్యక్షుడు అడపా శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కోశాధికారి, జిల్లా అధ్యక్షుడు అనిల్ జైన్ హాజరై, రాష్ట్ర సంఘానికి అనుబంధంగా అడపా శ్రీహరి నేతృత్వంలోని రాజమండ్రి సువర్ణవరక సంఘ కమిటీకే గుర్తింపు ఉందని, మరే ఇతర సంఘాన్ని రాష్ట్ర సంఘం గుర్తించదని తెలిపారు. సమావేశంలో ఎన్నికల అధికారులు కూర్మదాసు ప్రభాకర్, దొండపాటి సత్యంబాబు, వెత్సా బాబ్జి పాల్గొని గత ఆరేళ్లుగా సంఘానికి సేవ చేస్తున్న అడపా శ్రీహరి కమిటీనే 2025-27సంవత్సరానికి ఏకగ్రీవంగా ప్రకటించారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు సమావేశంలో పాల్గొని అప్పారావు మాట్లాడుతూ సువర్ణ వర్తకులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అండగా ఉంటామన్నారు. రాష్ట్ర కార్యదర్శి దొండపాటి జయసింహ, బొడ్డు రామారావు, గంటాప్రకాష్, కొనగళ్ళ వరదరాజు, అప్రార్ కటకంశెట్టి ప్రసాద్, సప్పా వెంకట రమణ, కృష్ణ కుమార్ జవ్వార్, కరణం జానకిరాం, నాగులకొండ రమేష్,దినేష్ కుమార్ జైన్, చంద్రమోహన్, కాంతారామ్ పాటిల్, కుమార్, అల్లు చంద్రకాంత్, యువరాజ్, అడపా రఘు, సూరిబాబు, సువర్ణవరక్త సంఘ సభ్యులు సుమారు 300 మంది సమావేశంలో పాల్గొన్నట్లు సంఘ సహాయ కార్యదర్శి లక్కోజు వీరభద్రరావు (లక్కోజి) తెలిపారు.

బీజేపీ నూతన అధ్యక్షులు మాధవ్‌ను కలిసిన రూరల్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్

కడియం, న్యూస్ విజన్ : ఆంధ్రప్రదేశ్ బీజేపీకి నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా విజయవాడలోని కన్వెన్షన్ హాల్‌లో జరిగిన అధ్యక్ష బాధ్యతల బదలాయింపు కార్యక్రమంలో రూరల్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్, కడియ